క్లుప్తంగా

ముమ్మరంగా పంటబోదె తవ్వకం పనులు



మొగల్తూరులోని నల్లంవారితోటలో పంటబోదె తవ్వుతున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కేపీ పాలెం నార్త్, సౌత్, పేరుపాలెం నార్త్, మొగల్తూరు పంచాయతీలోని నక్కావారిపేట, ఇంజేటివారి పాలెం, పడమటి పాలెం, పాలకమ్మ చెరువు తదితర ప్రాంతాల్లో మంచి నీటి చెరువులకు తాగు నీరందేలా పంట బోదెలు తవ్వుతున్నారు. శుక్రవారం మొగల్తూరు పంచాయతీలోని నల్లంవారితోటలో సుమారు 3 కిలోమీటర్ల మేర పంటబోదె తవ్వకం పనులను చేపట్టారు. తవ్వకం పనులను జేఈ వి.ఆనంద్ పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు.

గొర్రెలు, మేకలకు చిటికెన వ్యాధి నిరోధక టీకాలు



మర్రితిప్పలో గొర్రెలకు టీకా వేస్తున్న పశువైద్యులు

నరసాపురం రూరల్: గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా సంరక్షించడమే కాకుండా రైతాంగానికి అండగా నిలబడేందుకు చిటికెన వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో దోహదపడతాయని పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తమ శాఖ డీసీ జవర్ హుస్సేన్‌తో కలిసి చిటికెన వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఈ వ్యాధి గొర్రెలు, మేకల్లో కనిపిస్తుందన్నారు. తొలకరి సీజన్‌లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంన్నారు. వ్యాధి సోకిన జీవాలు తీవ్ర కడుపు నొప్పితో బాధపడి వెంటనే మృత్యువాత పడతాయన్నారు. ముందుగా టీకా వేయించడం ద్వారా వ్యాధి సోకకుండా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీ వై.సుధాకర్, మండల పశువైద్యాధికారి సురేంద్ర తదితరులు ఉన్నారు.

బేడ, బుడగ జంగాలకు అండగా జగనన్న సర్కార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

నరసాపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు మన అందరి జీవితాల్లో వెలుగు నింపాయని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శుక్రవారం నరసాపురం మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో జరిగిన బేడ, బుడగ జంగం కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరాజు అల్లుడు, ప్రముఖ వైద్యుడు అనిర్విణ్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ బేడ, బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించడం కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మనమంతా మద్దతుగా ఉండాలన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రసాదరాజును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొండపాటి వెంకట్, జేవీఆర్, కస్తూరి రంగ, వాస్కూరి నర్సింహ స్వామి, బేడ, బుడగ సంఘాల నాయకులు కుమారి మస్తాన్, నీలం నాంచారయ్య, ఆముదాల శ్రీను,కుమారి సత్యనారాయణ. కుమారి ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరునక్షత్ర ఉత్సవాలు



శేషవాహనంపై ఊరేగుతున్న స్వామివారు

నరసాపురం రూరల్ : నరసాపురంలోని శ్రీ ఆదికేశవ ఎంబేరుమనార్‌స్వామి వారి వర్ష తిరునక్షత్ర ఉత్సవాలు గత వారం రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. మే నెల 14 వరకూ జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శేషవాహనంపై స్వామివారి ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం అలంకారతిరుమంజనం, సేవాకాలం, లీలా విభూతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను, అయా వాహనాల ప్రాధాన్యతను ఆళ్వార్‌ల విశిష్టతను భక్తులకు తెలిపారు.

టెండర్ల దశకు రెగ్యులేటర్ల నిర్మాణ పనులు

- పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో నీటి కాలుష్యానికి చెక్
- సముద్రంలో నీరు వృథాకాకుండా అడ్డుకట్ట
- మూడు చోట్ల రెగ్యులేటర్ల నిర్మాణాలకు సన్నాహాలు



మొగల్తూరు మండలం మోళ్లపర్రు సీమౌత్ వద్ద రెగ్యులేటర్ నిర్మించనున్న ప్రాంతం

నరసాపురం : జిల్లాలోని తీరప్రాంతంతో పాటు కొల్లేరు ప్రాంతంలో నీటి కాలుష్యం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా ఉప్పునీటి ఇబ్బందుల నుంచి రైతాంగాన్ని రక్షించడానికి రూ.642.22 కోట్ల భారీ వ్యయంలో నిర్మించతల పెట్టిన రెగ్యులేటర్ల నిర్మాణ పనులు టెండర్ల దశకు చేరుకున్నాయి. దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యకు ఈ 8 ఏళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించింది. దీంతో పశ్చిమ, ఏలూరు, కృష్ణా ఇల్లాలలోని ప్రజలు ముఖ్యంగా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది. 2022 నవంబర్ 21న ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నరసాపురంలో శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన వెంటనే పనులకు సంబంధించి ప్రాథమిక సర్వే కూడా పూర్తయ్యింది. దీంతో టెండర్లు పలిచారు. ఈ ప్రాజెక్టుకు ఇరిగేషన్ శాఖ చేసిన ప్రతిపాదనలకు గతంలోనే ప్రభుత్వం పాలనా అనుమతులు కూడా ఇచ్చింది. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రెగ్యులేటర్ల నిర్మాణానికి గత 2023లో ఆమోదం లభించింది. పశ్చిమ గోదావరి జిల్లాలో రెండుచోట్ల, కృష్ణాజిల్లాలో ఒకచోట రెగ్యులేటర్స్ కమ్ వంతెనల నిర్మాణాలు చేయాలని నిర్ణయించారు. మొత్తం రూ.642.22 కోట్లు అంచనా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ చేపట్టింది.

రెగ్యులేటర్లు లేక రైతుల ఉప్పునీటి కష్టాలు వర్ణనాతీతం

అటు ఏలూరు ఇటు పశ్చిమగోదావరి జిల్లాల్లో విస్తరించిన కొల్లేరు సరస్సులో సుమారు 67 వరకూ చిన్న, మధ్యస్థ అలాగే పెద్ద డ్రెయిన్స్ కలుస్తున్నాయి. మళ్లీ కొల్లేరు సరస్సు నుంచి ఈ నీరంతా ప్రవహించుకుంటూ వచ్చి ఆకివీడు మీదుగా దుంపగడప వద్ద ఉప్పుటేరులో కలుస్తుంది. మళ్లీ ఆ నీరు కూడా సుమారు 64 కిలోమీటర్ల మేర ప్రవహించి జిల్లాలో శివారున ఉన్న మొగల్తూరుకు సరిహద్దుగా ఉన్న కృష్ణా జిల్లా చినగొల్లపాలెం వద్ద సముద్రంలో కలిసిపోతుంది. దీంతో పాటు జిల్లాలోని పలు ఉప్పుటేరుల్లోని నీరు కూడా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ మోళ్లపర్రు సీ మౌత్ (ఉప్పుటేరులు సముద్రంలో కలిసే ప్రాంతం) వద్ద కలుస్తున్నాయి. సముద్రంలో కలవడం ద్వారా ఈ నీరంతా ఉప్పునీరుగా మారుతుంది. సముద్రం ఆటుపోట్లుకు మళ్లీ సముద్రంలోని ఈ ఉప్పునీరే ఈ సీ-మైత్ ద్వారా రివర్స్‌లో డ్రెయిన్స్‌లోకి ప్రవేశించి ఉప్పునీరుగా మారుతోంది. ఒకప్పుడు చప్ప నీరుగా ఉండే కొల్లేరు సరస్సులోని చాలా భాగం ఉప్పునీరుగా మారడానికి కారణం కూడా ఇదే. ఉప్పునీరంతా తిరిగి డ్రెయిన్స్‌లో కలవడం ద్వారా అటు సాగుకు ఇటు తాగునీటికి కూడా పనికిరాకుండా పోతుంది.

సమస్య పరిష్కారం దిశగా సీఎం జగన్ అడుగులు

2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వాటర్ రీసోర్సెస్ ప్రాజెక్టు కమిటీ నిపుణల సలహా కోరుతూ వెంటనే ఉత్తర్వులిచ్చారు. కమిటీ నిపుణులు మూడు చోట్ల రెగ్యులేటర్‌ల నిర్మాణం చేపట్టి, నీటిని అదుపు చేస్తే సమస్యను పరిష్కారమవుతుందని సూచించడంతో వెనువెంటనే రెగ్యులేటర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. కేబినెట్ ఆమోదంతో పనులు టెండర్ల దశకు తీసుకొచ్చారు.

రెగ్యులేటర్‌ల నిర్మాణం ఇలా

పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు మండలం దుంపగడపలో రూ111 కోట్లతో రెగ్యులేటర్, మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ పంచాయతీ మోళ్లపర్రు (సముద్రం-ఉప్పుటేరు కలిసే సీమౌత్) వద్ద రూ 364.87 కోట్లతో రెగ్యులేటర్ కమ్ వంతెన, కృష్ణా జిల్లా పడతడిక వద్ద రూ.166.35 కోట్లతో రెగ్యులేటర్ కమ్ వంతెన నిర్మించేందుకు టెండర్లు పలిచారు. రెగ్యులేటర్ల నిర్మాణం ద్వారా సుమారు 2వేల ఎకరాల ఆయకట్టుగా రైతులకు సాగునీటిలో ఉప్పునీటి ఇబ్బందులు తొలగనున్నాయి. అలాగే 48 గ్రామాల వారికి త్రాగునీటి కాలుష్య సమస్యలు మాయం కానున్నాయి.

దీర్ఘకాల సమస్యకు పరిష్కారం



రెగ్యులేటర్ల నిర్మాణంతో దీర్ఘకాల సమస్యకు పరిష్కారం లభించనుంది. ఉప్పుటేరు, డ్రెయిన్‌లలోని నీరు సముద్రంలో కలిసే సముద్ర ముఖ ద్వారం వద్ద నీటిని రెగ్యులేట్ చేయడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉంది. వేలాది ఎకరాల రైతులకు సాగునీటి సమస్యలు దాటితో పాటే ఉప్పునీటి సమస్య తొలుగుతుంది. ఆక్వా రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుంది. గత టీడీపీ ప్రభుత్వం ఇలాంటి దీర్ఘకాల ప్రయోజనాలు ఉన్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టలేదు. మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే పనులు పూర్తవుతాయి.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌విప్

ముదునూరితోనే నియోజకవర్గ అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ నాయకుల మనోగతం

నరసాపురం : ఏళ్లుగా తీరని సమస్యలు..గోదావరి చెంతనే ఉన్నా పూర్తిస్థాయిలో తాగునీరు అందించలేదని దుస్థితి.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ప్రధాన ప్రాజెక్టులు.. ఇలా సమస్యలతో సతమతమవుతున్న నరసాపురం నియోజకవర్గాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆపన్నహస్తం అందించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపుతూ ఏకంగా రూ.3200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ప్రత్యేకంగా ఫిషరీస్ యూనివర్శిటీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. దీంతో జిల్లా కేంద్రాన్ని మించిన అభివృద్ధికి బాటలు వేశారు. ఈ నేపథ్యంలో సమస్యలు సజావుగా పరిష్కారం కావాలంటే మళ్లీ నియోజకవర్గంలో ముదునూరిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వైకేఎస్, వైఎస్సార్ సీపీ యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్, వైఎస్సార్‌సీపీనేత, న్యాయవాది పప్పుల రామారావు, దళిత విభాగం నేత ముసూడి రత్నం, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బుడితి సుమన్, కౌన్సిలర్ అడిదల శ్యామల తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నరసాపురం పట్టణం



రుస్తుంబాదలో రూ.13 కోట్లతో నిర్మించిన ప్రభుత్వాసుపత్రి

మత్స్యకారులకు పెద్దపీట



నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మత్స్యకారులను టీడీపీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసింది. ఓ మత్స్యకార మహిళనైన నన్ను ప్రతిష్టాత్మకమైన నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానంలో కూర్చోబెట్టారు. మొదటి సారి మత్స్యకార మహిళకు ముదునూరి అవకాశం కల్పించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు నియోజకవర్గంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడ్డారు. ఈ అభివృద్ధి పరంపర కొనసాగాలంటే ముదునూరి ప్రసాదరాజును గెలిపించుకోవాలి.

– బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్

రూ.3,200 కోట్ల ప్రాజెక్టులకు ఏకకాలంలో శంకుస్థాపనలు



ఏకంగా రూ 3,200 కోట్ల ప్రాజెక్టులకు ఏకకాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తీసుకొచ్చి శంకుస్థాపనలు చేయించడం ఓ రికార్డు. శంకుస్థాపనలు జరిగిన పనులన్నీ దాదాపు ప్రారంభమయ్యాయి. వశిష్ట వంతెన కూడా నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకున్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, స్థానికంగా ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజును గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది.

–చాగంటి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ

వైఎస్సార్ సీపీదే ఘన విజయం



పేరుపాలెంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎస్సీ నాయకులు

మొగల్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.వెంకట్రావు తెలిపారు. శుక్రవారం పేరుపాలెం సౌత్ గ్రామంలో మరో ఎస్సీ సీనియర్ నాయకుడు కారుమంచి అంబేద్కర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఎస్సీ, బీసీ, మైనార్టీలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు డీబీటీ ద్వారా పథకాలను అమలు చేశారన్నారు. తీర ప్రాంత గ్రామలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలన్నారు. వైఎస్సార్ సీపీ తరపున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముదునూరి ప్రసాదరాజు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.



మొగల్తూరు అబ్రహంపేటలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలు



మొగల్తూరు గోగులమ్మపేటలోని కమ్యూనిటీ హాలు



కొప్పర్రు పెదపేటలో కాలువ వాడకం రేవులు

గ్రామాల్లో అభివృద్ధి పరవళ్లు



ధర్బరేవు కాలనీలో వేసిన సీసీ రోడ్లు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను గ్రామ స్థాయికి తెచ్చి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. స్థానిక ఎమ్మెల్యేలను నియోజకవర్గంలోని సచివాలయవాల వారీగా గడప గడపకూ తిరిగి సంక్షేమ, అభివృద్ధిని వివరించే కార్యక్రమాన్ని పూర్తి చేసిన సచివాలయానికి రూ.20 లక్షల నిధులను అందజేసింది. అలా వచ్చిన నిధులతో నరసాపురం నియోజవర్గంలో నరసాపురం, మొగల్తూరు మండలాలతోపాటు పట్టణంలోనూ వెరసి రూ.11.68 కోట్లతో సుమారు 216 అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, కాలువల్లో రేవులు తదితర పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవడంతో అయా ప్రాంతాల రూపురేఖలు మారి మరింత అభివృద్ధి కనిపిస్తుంది.

– నరసాపురం రూరల్



లిఖితపూడిలోని సీసీ రహదారి

వంతెన సమస్యకు పరిష్కారం

మొగల్తూరు: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముదునూరి ప్రసాదరాజు ఎమ్మెల్యే అయిన తరువాత గ్రామంలోని సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. మండలంలోని కాళీపట్నం కాలువపై కాళీపట్నం తూర్పు, పడమర గ్రామాలను కలుపుతూ గతంలో వంతెన నిర్మించారు. రహదారులు అంతగా అభివృద్ధి కాని ఆ రోజుల్లో కాళీపట్నం రెవెన్యూ గ్రామాలైన కాళీపట్నం తూర్పు, పడమర, జగన్నాథపురం, కొత్తోట, పాతపాడు గ్రామలతో పాటు కృష్ణా జిల్లా చిన్న గొల్లపాలెం, లక్ష్మీపురం గ్రామాల ప్రజలకు కూడా ఇదే దారి. అంతే కాక రాష్ట్రంలోనే పేరుగాంచిన పాతపాడు సంతకు వెళ్లాలంటే ఈ వంతెన దాటి వెళ్లాల్సి వచ్చేది. అయితే వంతెన నిర్మించి సుమారు 50 సంవత్సరాలు కావడం, రహదారులు అభివృద్ధి కావడంతో రవాణా సదుపాయాలు మెరుగుపడడంతో నిత్యం ట్రాఫిక్ పెరిగింది. అంతే కాక వేలాది ఎకరాల్లో ఆక్వా చెరువులు పెరగడంతో వాహనాల రాకపోకలు పెరిగాయి. వంతెన శిథిలావస్తకు చేరడంతో పాత వంతెన తొలగించి నూతనంగా వంతెన నిర్మించాలని గ్రామస్తులు అనేక సార్లు ప్రజాపతినిదులుకు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కాలేదు.



కాళీపట్నం కాలువపై నిర్మించిన వంతెన



పూర్తయిన కాళీపట్నం-పాతపాడు రహదారి

వైఎస్సార్ సీపీ హయాంలో మారిన పరిస్థితి

2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన ముదునూరి ప్రసాదరాజుకు గ్రామ సమస్యలపై పట్టు ఉండడంతో వంతెన నిర్మాణంతో పాటు కాళీపట్నం నుంచి పాతపాడు వరకు సుమారు 5 కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి రూ 12 కోట్లు మంజూరు చేయించారు. దీంతో ముందుగా పాత వంతెన తొలగించి నూతనంగా రెండు లైన్ల వంతెన నిర్మించాలని ప్రసాదరాజు అధికారులకు సూచించడంతో వంతెన పూర్తి చేశారు. అనంతరం కాళీపట్నం వంతెన నుంచి పాతపాడు వరకు రహదారి పనులకూడా ఇటీవలే పూర్తి చేశారు. దీంతో నిత్యం వంతెన మీదుగా ప్రయాణించే వాహనదారులు సమస్య తీరింది. అయితే కాళీపట్నం పడమర గ్రామంలో రూ 2.50 కోట్లతో చేపట్టిన ఆసుపత్రి భవనం పూర్తికావల్సి ఉంది. ఆసుపత్రి నిర్మాణం పూర్తియితే సుమారు 10 గ్రామల ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండటమే కాకుండా రోగుల సమస్యలు తీరతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌ని గెలిపించండి



28వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కర్రా జయసరిత

పాలకొల్లు అర్బన్: సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనం కోసం ఆలోచన చేసి సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కర్రా జయసరిత అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 28వ వార్డులో జయసరిత శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ప్రచారంలో వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కడలి రామలక్ష్మి, పెచ్చెట్టి లక్ష్మీ విమల, కుసుమే ఝాన్సీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలకొల్లులో భారీ బైక్ ర్యాలీ

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, చందక సత్తిబాబు, పాత్తూరి బుచ్చిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం 7.30గంటలకు పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అక్కడ నుంచి బల్లిపాడు, లంకలకోడేరు, భగ్గేశ్వరం, పూలపల్లి, పట్టణంలోని లాకుల సెంటర్, గాంధీబొమ్మల సెంటర్, యడ్లబజార్ మీదుగా యాళ్లవానిగరువు, యలమంచిలి మండలం అడవిపాలెం, మేడపాడు, కట్టుపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల వరకు ర్యాలీ సాగుతుందని వివరించారు. ఈ ర్యాలీలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొని ర్యాలీ విజయవంతం చేయాలని వారు కోరారు.

బేడ, బుడగ జంగాలకు అండగా జగనన్న సర్కార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

నరసాపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు మన అందరి జీవితాల్లో వెలుగు నింపాయని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శుక్రవారం నరసాపురం మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో జరిగిన బేడ, బుడగ జంగం కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరాజు అల్లుడు, ప్రముఖ వైద్యుడు అనిర్విణ్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ బేడ, బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించడం కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మనమంతా మద్దతుగా ఉండాలన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రసాదరాజును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొండపాటి వెంకట్, జేవీఆర్, కస్తూరి రంగ, వాస్కూరి నర్సింహస్వామి, బేడ, బుడగ సంఘాల నాయకులు కుమారి మస్తాన్, నీలం నాంచారయ్య, ఆముదాల శ్రీను,కుమారి సత్యనారాయణ. కుమారి ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు చిటికెన వ్యాధి నిరోధక టీకాలు



మర్రితిప్పలో గొర్రెలకు టీకా వేస్తున్న పశువైద్యులు

నరసాపురం రూరల్: గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా సంరక్షించడమే కాకుండా రైతాంగానికి అండగా నిలబడేందుకు చిటికెన వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో దోహదపడతాయని పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తమ శాఖ డీడీ జవర్ హుస్సేన్‌తో కలిసి చిటికెన వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఈ వ్యాధి గొర్రెలు, మేకల్లో కనిపిస్తుందన్నారు. తొలకరి సీజన్‌లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. వ్యాధి సోకిన జీవాలు తీవ్ర కడుపు నొప్పితో బాధపడి వెంటనే మృత్యువాత పడతాయన్నారు. ముందుగా టీకా వేయించడం ద్వారా వ్యాధి సోకకుండా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీ వై.సుధాకర్, మండల పశువైద్యాధికారి సురేంద్ర తదితరులు ఉన్నారు.

ఆచంటలో కాపులపై ప్రత్యేక శ్రద్ధ



పెనుగొండలో పూర్తయిన కాపు కమ్యూనిటీ భవనం



పెనుమంచిలిలో శ్లాబు దశకు చేరుకున్న కాపు కమ్యూనిటీ భవనం



ఆచంటలో నిర్మాణంలో ఉన్న కాపు కమ్యూనిటీ భవనం

- వేగంగా కాపు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు
- గత టీడీపీ హయాంలో కనీసం పట్టించుకోని వైనం

పెనుగొండ: ఆచంటలో కాపుల సమస్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కాపుల కమ్యూనిటీ భవనాలపై పూర్తిగా నిర్లక్ష్యం చూపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆచంట నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన కాపు కమ్యూనిటీ భవన నిర్మాణాలకు మోక్షం కలిగింది. కాపు నాయకులు వినతి మేరకు రంగనాథరాజు కమ్యూనిటీ భవన నిర్మాణాలు పూర్తి చేయించాలంటూ విజ్ఞప్తి చేయడంతో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేయిస్తున్నారు. దీనిలో తొలుత పెనుగొండలోని కాపు కమ్యూనిటీ భవన నిర్మాణం తొమ్మిదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించినా నిర్లక్ష్యానికి గురై స్లాబ్ పూర్తయిన అనంతరం నిలిచిపోయింది. టీడీపీ పాలనలో ఇంచు కూడా ముందుకు సాగలేదు. ఈ తరుణంలో కాపు కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేస్తానంటూ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు.

ప్రత్యేక నిధుల కేటాయింపు

కాపు కమ్యూనిటీ హాల నిర్మాణానికి రెండు అంతస్తులు మేర నిర్మించడానికి ప్రతిపాదనలు చేసినా పునాదులో పటిష్టత లేదని ఇంజినీరింగ్ అధికారులు తెల్పి చెప్పడంతో మండల పరిషత్ నుంచి రూ.10 లక్షలు, జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేసి ఇటీవలే పూర్తి చేశారు. దీంతో పాటు ఆచంట మండల పెనుమంచిలిలోనూ కాపు కమ్యూనిటీ భవన నిర్మాణం ఇటీవలే ప్రారంభించారు. నిర్మాణ దశలో ఉండగానే స్థానికులు ప్రారంభోత్సవం చేశారు. సీఎండీఎఫ్ నుంచి రూ.20 లక్షలు, జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకూ రూ.55 లక్షల ఖర్చుతో నిర్మాణం పనులు జరుగుతుంది. అదే విధంగా ఆచంట కాపులపాలెంలోనూ కమ్యూనిటీ భవన నిర్మాణం శరవేగంగా ప్రారంభించారు. పనులు జోరుగా కొనసాగుతున్నాయి. దీంతో పాటు వడలిలోని కాపుల రామాలయానికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు రూ.10 లక్షలు నిధులు అందించారు. తామరాడలోనూ కాపుల కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా కాపులను నిర్లక్ష్యం చేసినా మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అండగా నిలిచి పలు కమ్యూనిటీ భవనాలకు సానుకూలంగా నిధులు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించినందుకు కాపు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి



కాజ పడమర గ్రామంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గుడాల మంగతాయారు

యలమంచిలి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) భార్య మంగతాయారు కోరారు. మండలంలోని కాజ పడమర గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరించారు. మళ్లీ ప్రభుత్వ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా మీ ఇంటికి రావాలంటే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యేగా నిలబడిన తన భర్త గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)కు ఎమ్మెల్యే ఓటు నరసాపురం ఎంపీగా నిలబడిన గూడూరి ఉమాబాలకు ఎంపీ ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల వేణు గోపాలస్వామి (వేణు), మాజీ జెడ్పీటీసీ గుబ్బల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ బండి ఏసుబాబు, నాయకులు విమల, వర్ధనపు వికాష్, మామిడిశెట్టి సత్యనారాయణ, కట్టా నాగబాబు, మద్దా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారోత్సాహం



చెరుకువాడలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు గోవర్ధన



దొంగగూడెంలో బ్యాలెట్ నమూనా వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రచార పర్వం

రోజురోజుకూ వైఎస్సార్ సీపీకి ఆదరణ పెరుగుతుండడంతో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆచంట, పెనుగొండ మండలాలల్లో ఏఎంసీ చైర్మన్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ సభ్యులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు ప్రచారాలతో హోరెత్తించారు. నమూనా బ్యాలెట్‌తో అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలవాలని కోరుతున్నారు. ఇంటింటికీ ప్రచారంతో పాటు దుకాణాల వద్ద, కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రైతులకు బ్యాలెట్‌పై అవగాహన కల్పించి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు.
–పెనుగొండ



వల్లూరులో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య



పెనుమంచిలిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చింతపర్రులో మోటార్ సైకిళ్ల ర్యాలీ



చింతపర్రులో మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న టీటీడీ సభ్యుడు మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని టీటీడీపీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు కోరారు. మండలంలోని చింతపర్రులో శుక్రవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన శేషుబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తేనే నవరత్నాల పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతాయన్నారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)లను గెలిపించాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ర్యాలీ గ్రామంలోని అన్ని వీధుల మీదుగా సాగింది. జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డిమాసు నాగేంద్ర, గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, పార్టీ నాయకులు పెన్మెత్స వెంకట కృష్ణంరాజు, పెన్మెత్స రామరాజు, దిద్దే సత్యనారాయణ, అంగర రమేష్, చల్లా సాంబయ్య, చేబోలు శ్రీనివాస్, అందె టేరీనాథ్, మేకా ఏడుకొండలు, వరదా సూరిబాబు, వాసా బసవ నాగన్న, ఆకుమర్తి మోషే, తాళం రవి, శిర్రా రవి, అందే శివ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కేపీ పాలెం నార్త్, సౌత్, పేరుపాలెం నార్త్, మొగల్తూరు పంచాయతీలోని నక్కావారిపేట, ఇంజేటివారి పాలెం, పడమటిపాలెం, పాలకమ్మ చెరువు తదితర ప్రాంతాల్లో మంచి నీటి చెరువులకు తాగు నీరందేలా పంట బోదెలు తవ్వుతున్నారు. శుక్రవారం మొగల్తూరు పంచాయతీలోని నల్లంవారితోటలో పంటబోదె తవ్వకం పనులను చేపట్టారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పూర్తి



ఆచంటలో శిక్షణా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఓ స్వామి నాయుడు

పెనుగొండ: నియోజకవర్గంలోని 187 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని దీనికి అనుగుణంగా సిబ్బంది నియామకంపై సమీక్ష నిర్వహించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు తెలిపారు. శుక్రవారం ఆచంటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు స్ట్రాంగ్ రూం వద్ద సిబ్బందిని, భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ అనంతరం నియోజకవర్గానికి చెందిన బ్యాలెట్ యూనిట్లు భీమవరంలోని బి.సీతా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని 187 పోలింగ్ కేంద్రాలలోని పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఇతర అనుబంధ శాఖల ఉద్యోగులను నియమించామన్నారు. పోలింగ్ ముందు రోజు ఎన్నికల విధులు నిర్వహించే డిస్ట్రిబ్యూషన్ టీం, పోలింగ్ అనంతరం ఈవీఎంలను భద్రపరిచే కళాశాల రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి శుక్రవారం శిక్షణ ఇచ్చామన్నారు. ఎన్నికలు నిర్వహించే డిస్ట్రిబ్యూట్ టీం పోలింగ్ ముందు రోజు ఉదయం 7 గంటలకు ఆచంటలోని ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావాలన్నారు. మొత్తం 2500 మంది పోలింగ్ సిబ్బందిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు హాజరుకానున్నారన్నారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఐపీ శెట్టి, కె.లక్ష్మీ, ఎంపీడీఓలు వి.నరసింహ ప్రసాద్, పి.పద్మజ, ఎస్.శ్రీనివాస్ దొర, డి.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరునక్షత్ర ఉత్సవాలు

నరసాపురం రూరల్ : నరసాపురంలోని శ్రీ ఆదికేశవ ఎంబేరుమనార్‌స్వామి వారి వర్ష తిరునక్షత్ర ఉత్సవాలు గత వారం రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. మే నెల 14 వరకూ జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శేషవాహనంపై స్వామివారి ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం అలంకారతిరుమంజనం, సేవాకాలం, లీలా విభూతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను, ఆయా వాహనాల ప్రాధాన్యతను ఆళ్వార్ల విశిష్టతను భక్తులకు తెలిపారు.

సంక్షేమ ఫలాలే శ్రీరామరక్ష

వైఎస్సార్ సీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొంటున్నారు. ఇచ్చిన మాట తప్పకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, అందుకే తాము ధైర్యంగా ప్రజల మధ్య తిరుగుతున్నామని చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడడం ఖాయమని చెబుతున్న వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకుల మనోగతాన్ని ఓ సారి తెలుసుకుందాం. – పాలకొల్లు సెంట్రల్

కులమతాలకు అతీతంగా సంక్షేమం



రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కులమతాలకతీతంగా అన్ని కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ ఫలం అందింది. ఎన్నికల ముందు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని గాలికి వదిలేసే నాయకుడు చంద్రబాబు అయితే ఇచ్చిన హామీలనే కాకుండా మరిన్ని సంక్షేమ ఫలాలను అందించే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి. గతంలో చంద్రబాబును చూసిన ప్రజలు ఇప్పుడు ఎన్ని హామీలిచ్చిన నమ్మే పరిస్థితిలో లేరు. ఇన్ని సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజలు మళ్లీ జగనే రావాలని కోరుకుంటున్నారు.

మేకా శేషుబాబు, టీటీడీ బోర్డు మెంబర్, మాజీ ఎమ్మెల్సీ

అభివృద్ధి పరుగులు



నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో ఎంతో మందికి విద్య ఉద్యోగ ఉపాధి కల్పించే రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. పట్టణంలో ఎప్పటి నుంచో తీరని సమస్యగా ఉన్న తాగునీటి సమస్యను రూ.15 కోట్లతో నూతన ఫిల్టర్ ప్లాంట్ నిర్మాణం ద్వారా పరిష్కరించారు. అలాగే రూ. 16.60 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రి నిర్మాణం, 2500 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు పంపిణీ, రూ. 50 లక్షలతో మునిసిపల్ అతిథిగృహం నిర్మాణం, డిబిటి, నాన్‌డిబిటి ద్వారా సుమారు 3 లక్షల మందికి లబ్ధి చేకూరింది.

– గుణ్ణం నాగబాబు, వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



గత ప్రభుత్వంలోలా జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రతి పథకం ఇంటికే చేరుకుంటుంది. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ రావడం వల్లే ఇది సాధ్యం అవుతుంది. రైతులు ఏ సమస్య వచ్చినా మండల కేంద్రాలకు వెళ్లాల్సిన లేకుండా నూతన రైతు భరోసా కేంద్రాలు, నూతన సచివాలయాలు, నూతన హెల్త్ సెంటర్లు ఇలా ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఒక్క నిమిషం కూడా వేచి ఉండే అవసరం లేకుండా వలంటీర్లు తెల్లవారుజామునే ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందించడం వృద్ధులు, వికలాంగుల్లో చెప్పలేని ఆనందం కనిపిస్తుంది. – యడ్ల తాతాజీ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్

యానాదులకు సీఎం జగన్‌తో మేలు



యానాదులతో మాట్లాడుతున్న మేకల ఏడుకొండలు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి యానాది కులస్థులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఎంతో మేలు చేశారని యానాది గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మేకల ఏడుకొండలు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో యానాది కుటుంబాలను శుక్రవారం ఆయన కలుసుకుని రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మరలా అధికారంలోకి రావడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు. సీఎంగా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తేనే నవరత్నాల పథకాలు యథావిధిగా ప్రజలకు అందుతాయన్నారు. రాష్ట్రంలోని 10లక్షల మంది యానాదులు ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందారన్నారు. యానాదుల బిడ్డలు చదువులకు దగ్గరయ్యారని వివరించారు. యానాదులంతా ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన దగ్గులూరు యానాదుల పుంతలో నివాసం ఉంటున్న పలువురు యానాదుల కుటుంబాలను, అలాగే మండలంలోని పలు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న యానాదులను ఆయన స్వయంగా కలుసుకుని వైఎస్సార్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తోట సుబ్రహ్మణ్యం, ఉల్లంపర్రు సంఘ అధ్యక్షుడు శెట్టి ధర్మయ్య, తోట రాంబాబు, తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు.